మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

రామగుండంలో పోలీస్ పాలన

- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ కక్షపూరిత రాజకీయాలు
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 17: రామగుండంలో ప్రజాపాలనకు బదులుగా పోలీస్ పాలన కొనసాగుతున్నదని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రామగుండంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రజాపాలనకు బదులు పోలీసు పాలన, నియంత పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రతిపక్ష పార్టీగా నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా పోలీసులతో తమను ఎక్కడికిక్క అడ్డుకుంటూ, దాడులు చేస్తూ తమపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ ఎమ్మెల్యే ప్రోద్బలంతో మహిళా కార్పొరేటర్లపై కేసులు పెట్టించడమే కాకుండా, ఠాణాకు వెళ్లిన మహిళపై సీఐ దుర్భాలాడడం దుర్మార్గమన్నారు. ట్రస్ట్‌కు సంబంధించిన భూమిలో ఆలయాన్ని నిర్మాణం చేయాలని పూనుకున్నవారిపై ఎమ్మెల్యే తనకు సంబంధించిన వ్యక్తితో తమపై, తన తండ్రిపై, అక్కడ ఉన్న వారిపై పెట్రోల్ పోసి హత్యచేయాలని చూశారని బాధితులు పేర్కొంటున్నారని, కానీ పోలీసులు అతనిపై హత్యాయత్నం కేసు పెట్టకుండా కాపాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో పోలీస్ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఐజీ దృష్టికి తీసుకెళ్తామని చెపారు. అయినా న్యాయం జరుగకపోతే ప్రజాక్షేత్రంలో పోరాటాలకు సిద్ధమవుతాని హెచ్చరించారు. ఇక్కడ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, కవితా సరోజిని, బీఆర్ఎస్ నాయకులు నూతి తిరుపతి, పిల్లి రమేశ్, బొడ్డు రవీందర్, నారాయణ దాసు మారుతి, అచ్చె వేణు, తోకల రమేశ్, సట్టు శ్రీనివాస్, జాహిద్ పాషా, నీరటి శ్రీనివాస్, కిరణ్, రమ్య, సంధ్యా రెడ్డి, పద్మ, వెంకటేశ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

గోదావరిఖని, నవంబర్ 17: నగరంలోని 25వ డివిజన్ పద్మావతికాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరు తూ స్థానికులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు క్యాంపు కార్యాలయంలో ఆదివారం వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని కవిత టాకీస్ ఏరియా నుంచి కోర్టు వెనుకాల మెయిన్‌రోడ్డును తవ్వకంతో స్కూల్ వ్యాన్‌లు, ఆటోలకు మట్టి అడ్డుగా ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా తాటికొండ శంకర్

కమాన్‌పూర్, నవంబర్ 17: బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా సిద్ధిపల్లె గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు తాటికొండ శంకర్‌ను నియమిస్తున్నట్లు మంథని నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి పుట్ట మధు ఆదివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణుల సమక్షంలో ప్రకటించారు. శంకర్ మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని, అందరినీ కలుపుకొని కార్యక్రమాలు చేపడుతానని నాయకుల సలహాలు సూచనలు తీసుకుంటూ మండలంలో మరింత పటిష్టపర్చే విధంగా పని చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో మండల కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపారు.

పుట్ట మధూకర్‌పై హత్య కుట్రను తేల్చాలి

మంథని : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- చల్ల నారాయణ వ్యాఖ్యలపై ప్రభుత్వం విచారణ జరిపించాలి
- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

మంథని, నవంబర్ 17: తమ నాయకుడు పుట్ట మధూకర్‌పై దాడి చేసేందుకు కుట్ర పన్నినట్లు మాజీ కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డే స్వయంగా మాట్లాడిన మాటలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని విచారణ జరిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకుడు తగరం శంకర్‌లాల్ డిమాండ్ చేశారు. మంథని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. బహుజన బిడ్డ పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హత్య చేయాలని పథకం రచించినట్లు చల్ల నారాయణరెడ్డి మాటలను సీరియస్‌గా తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పుట్ట మధూకర్‌ను అడ్డు తొలగించుకుంటే రాజకీయంగా తనకు ఎదురేలేదని భావించిన శ్రీధర్‌బాబు తన అనుచరుడైన నారాయణరెడ్డితో కలిసి హత్యకు ప్లాన్ చేసినట్లు తెలుస్తున్నదన్నారు. రాజకీయ సభల్లో సైతం పుట్ట మధూకర్ తనను చంపడానికి చూస్తున్నారని చాలా సందర్భాల్లో చెప్పిన విషయాలను గుర్తు చేశారు. తమ నాయకుడు పుట్ట మధూకర్‌కు ఎలాంటి హాని జరిగినా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ అయిన పుట్ట మధూకర్ ప్రభుత్వం గన్‌మెన్‌లను తొలగించడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బుద్ధార్థి రవి, పోగుల సదానందం, మంతెన దుర్గమ్మ లింగయ్య, కారెంగుల సుధాకర్, స్వరూప వీరారెడ్డి పాల్గొన్నారు.

హత్య కుట్రపై విచారణ చేయాలి

రామగిరి, నవంబర్ 17: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను హత్య చేసేందుకు కుట్ర చేసిన వారిపై ప్రభుత్వం, పోలీస్ శాఖ సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకేసి రవీందర్ డిమాండ్ చేశారు. సెంటినరీకాలనీలో ఆదివారం ఆయన మాట్లాడారు. తమ నాయకుడు పుట్ట మధూకర్‌పై హత్యకు ప్రేరేపించిన ఇద్దరు వ్యక్తులు అని సోషల్ మీడియలో వీడియో ప్రచారమవుతున్నదని, మంథని నియోజక వర్గంలో కలకలం సృష్టించిందన్నారు. నాయకులు మ్యాదరవేన కుమార్ యాదవ్, పూదరి సత్యనారాయణ గౌడ్, కాపురబోయిన భాస్కర్, బుర్ర శంకర్, పుల్లెల కిరణ్, మోడగోని రాజన్న, దామెర శ్రీనివాస్, ఎం రాజు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలి

కమాన్‌పూర్, నవంబర్ 17: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై గతంలో జరిగిన హత్య కుట్రపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడారు. కాంగ్రెస్‌లో మంత్రి శ్రీధర్‌బాబుకు ముఖ్య అనుచరుడిగా కొనసాగిన నారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. నాయకులు బొమ్మగాని అనిల్ గౌడ్, పొన్నం రాజేశ్వరి, మేకల సంపత్, గుర్రం లక్ష్మీమల్లు, నీలం శ్రీనివాస్, చిందం తిరుపతి, తోట వీరయ్య, కొలిపాక శంకర్, కొండ వెంకటేశ్, నారాయణ, సత్యం, సాయి కుమార్, చిప్పకుర్తి శ్రీనివాస్, బొల్లపల్లి శంకర్, మేకల ఎల్లయ్య, కొయ్యడ కుమార్, నర్సయ్య పాల్గొన్నారు.

శిల్పారామంలో గుమ్మడి ఉజ్వల నృత్య ప్రదర్శన

శిల్పారామంలో 'ఉజ్వల' ప్రదర్శన

కోల్‌సిటీ, నవంబర్ 17: కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశైలంలోని శిల్పారామంలో రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో గోదావరిఖనికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ కూచిపూడి కళాకారిణి గుమ్మడి ఉజ్వల తన శిష్య బృందంతో ఇచ్చిన నాట్య ప్రదర్శనలకు ఆదరణ లభించింది. ఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా శిల్పారామంలో జరిగే శాస్త్రీయ కళోత్సవాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది శాస్త్రీయ సంగీత, నాట్య కళాకారులు పాల్గొంటారు. దేవస్థానం ఆహ్వానం మేరకు కూచిపూడి కళాకారిణి గుమ్మడి ఉజ్వల తన శిష్యులు హనిక, వైష్ణవి, వామీకలతో కలిసి ప్రదర్శన ఇచ్చారు. వినాయక కౌట్వం, శివస్థుటాకం, శివ లీలలు, శివ స్తుతి తదితర నాట్య ప్రదర్శనలతో ప్రశంసలు అందుకున్నారు. దేవస్థానం చైర్మన్ శివారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

సజావుగా గ్రూప్-3 పరీక్ష

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

పెద్దపల్లి కమాన్/ఫర్టిలైజర్‌సిటీ/రామగిరి, నవంబర్ 17 : జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష సజావుగా జరిగిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. పెద్దపల్లిలోని ట్రినిటీ డిగ్రీ కళాశాల, ఎన్టీపీసీలో రెండు కేంద్రాలు, రామగిరిలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ , టీజీపీఎస్‌సీకి చెందిన పరిశీలకులు సందర్శించారు. పరీక్ష సరళిని పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు లు బందోబస్తు నిర్వహించారు. నిమిషం ఆల స్యం నిబంధనతో పరీక్షా కేంద్రాల వద్ద పలువురు అభ్యర్థులు వెనుదిరిగి వెళ్లాల్సి వచ్చింది.

అభ్యర్థుల గైర్హాజరే ఎక్కువ..

గ్రూప్-3 పరీక్షపై అభ్యర్థులు విముఖత చూపారు. పరీక్షకు అభ్యర్థుల హాజరు కన్నా గైర్హాజరు శాతం ఎక్కువ ఉండడమే ఇందుకు నిదర్శనం. జిల్లాలో మొత్తం 8,947 మంది అభ్యర్థులు పరీక్ష రాయల్సి ఉండగా, మొదటి పేపర్‌కు 4,390 మంది హాజరయ్యారు. 49.06 హాజరు శాతం నమోదైంది. మధ్యాహ్నం జరిగిన పేపర్‌కు 4440 మంది పరీక్ష రాశారు. 49.62 హాజరు శాతం నమోదైంది. దీంతో నిరుద్యోగ యువతీ యువకులు గ్రూప్-3 ఉద్యోగాలపై ఆసక్తి చూపడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

కోల్‌సిటీ, నవంబర్ 17: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలని, ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణలకు ప్రజలకు స్వేచ్ఛ ఇవ్వాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు నంది రామయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం గోదావరిఖనిలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వికారాబాద్ జిల్లా లగచర్ల తదితర గ్రామాలపై పోలీసుల దాడులు ఆపాలనీ, అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక చర్య అన్నారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులు తమ భూముల రక్షణ కోసం చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేశ్, గుమ్మడి వెంకన్న, ఆడెపు శంకర్, వైకుంఠం, చంద్రయ్య, పెండ్యాల రమేశ్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, తీగుట్ల రాములు, రాయమల్లు పాల్గొన్నారు.

ప్రభుత్వం బకాయిలు చెల్లించాలి

మంథని, నవంబర్ 17: మాజీ సర్పంచుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో పని చేసిన పనులకు నేటికీ బిల్లులందక మాజీ సర్పంచులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు చేసి అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు దేవుళ్ల మీద ప్రమాణాలు చేసి బిల్లు చెల్లిస్తామని మాట ఇచ్చారని, ఆ మాటను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని కోరారు. తక్షణమే బిల్లులను చెల్లించకుంటే సీఎం వేములవాడ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బుద్ధార్తి రవి, పోగుల సదానందం, ఎర్రబెల్లి నరేశ్ రావు, మంతెన దుర్గమ్మ లింగయ్య, కారంగుల సుధాకర్, స్వరూప వీరారెడ్డి, కావేనన పద్మ కొమురయ్య పాల్గొన్నారు.

ఫోన్‌తో ఆడుకుంటున్నాడని..

- బాలుడిపై కత్తితో అతని తండ్రి స్నేహితుడి దాడి
- నిందితుడి అరెస్టు

పెద్దపల్లి టౌన్, నవంబర్17: తన ఫోన్ ఇవ్వకుండా ఆడుకుంటూ విసిగిస్తున్నాడని ఓ బాలుడిపై అతని తండ్రి స్నేహితుడు కత్తితో దాడి చేసిన ఘటన పెద్దపల్లిలోని అంబేద్కర్ నగర్‌లో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ లక్ష్మణరావు వివరాల ప్రకారం.. అంబేద్కర్ నగర్‌లోని బండారి కుంటకు చెందిన అబ్దుల్ అనీఫ్, అమర్‌నగర్‌కు చెందిన షేక్ చాంద్ స్నేహితులు. అయితే అబ్దుల్ అనీఫ్-సన్నియా బేగం దంపతులకు కొడుకు గౌస్ బాబా(14) ఉన్నాడు. అయితే అనీఫ్ కోసం చాంద్ రాగా, అతను ఇంటివద్ద లేడు. అతని కొడుకు గౌస్ బాబా ఇంటి సమీపం లో ఆడుకుంటున్నాడు. మీ డాడీ ఎక్కడు న్నాడని గౌస్ బాబాను చాంద్ అడిగాడు. సమాచారం తెలుసుకునేందుకు చాంద్ తన ఫోన్‌ను గౌస్‌బాబాకు ఇచ్చాడు. ఫోన్‌తో ఆడు కుంటూ అతని తండ్రి గురించి వివరాలు చెప్పక పోవడంతో కోపోద్రిక్తుడయ్యాడు. పక్కనే చికెన్ సెంటర్‌లోని కత్తితో బాలుడి మెడపై దాడి చేశాడు. వెంటనే తల్లిదండ్రులు ఆనీఫ్, సన్నియా బేగం వచ్చి, గౌస్‌ను పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు షేక్ చాంద్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపు లోకి తీసుకొని విచారించారు. అనీఫ్ ఇంట్లో ఉన్నా అతని కొడుకు లేడని చెప్పాడని, తన ఫోన్‌తో ఆడుకుంటూ తిరిగి ఇవ్వకపోవడంతో ఆవేశా నికి లోనై దాడి చేసి నట్లు నిందితుడు ఒప్పుకున్నాడని, అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఇక్కడ ఏఎస్ ఐ రామస్వామి, కానిస్టేబుల్ రియాజ్ ఉన్నారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 17 : ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య, ఎస్‌వోటు జీఎం రాముడు జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణును ఆదివారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆర్జీ-2 ఏరియా విస్తరణ కు భూసేకరణ, ప్రాజెక్టు విస్తరణకు అనుమతులపై ఆయనకు విన్నవించారు. ఆయన వెంట జే సునీత ఉన్నారు.

శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ముత్తారం, నవంబర్ 17: మండలంలోని పలు శుభకార్యాలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరయ్యారు. ఓడేడ్‌లో బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి పాపారావు, రమ కూతళ్లు శ్రీనిధి, ప్రనధికి నూతన వస్త్రాలంకరణ, నూతన గృహప్రవేశం, కేశనపల్లిలో శ్రీలత, లక్ష్మణ్ వివాహ వేడుకల్లో ఆశీర్వదించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, నాయకులు నూనె కుమార్, నాంసాని సమ్మయ్య, నరెడ్ల రమేశ్, సదానందం, రవీందర్, మహేందర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో నరేందర్ రెడ్డి

సమాజాభివృద్ధికి తోడ్పడాలి

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి
- అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం

సుల్తానాబాద్, నవంబర్ 17 : సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా ముందుకు సాగాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వీ నరేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మానసికంగా, శారీరకంగా పటిష్టంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణంలోని నీరుకుళ్ల రోడ్డులోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం ప్రకటించారు. అంతకు ముందు విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సూర శ్యామ్, కౌన్సిలర్ గొట్టం లక్ష్మీలను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సాయిరి మహేందర్, గొట్టం మహేశ్, కందుకూరి ప్రకాశ్ రావు, కానిపర్తి తిరుపతి రావు, మునీందర్, అమిరిశెట్టి తిరుపతి, పెగడ పరశురాం, వేముల కిరణ్, కాసర్ల మధుసూదన్ రెడ్డి, పిడుగు పోచాలు, గరిగే శ్రీనివాస్, లెక్కల గంగాధర్, తొర్రికొండ తిరుపతి ఉన్నారు

27న ఉద్యమకారుల విజయసంకల్ప యాత్ర

గోదావరిఖని, నవంబర్ 17: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ నెల 27న కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్తూపం నుంచి జరుగు పాదయాత్రను మలిదశ ఉద్యమకారులు విజయంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఓ ప్రవేటు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర వేములవాడ వరకు కొనసాగి శ్రీ రాజరాజేశ్వర స్వామికి మొక్కులు సమర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ తొలి, మాలిదశ ఉద్యమకారులు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయ్యాలన్నారు. ఇక్కడ ఉద్యమకారుల ఫోరం రీఆర్గనైజింగ్ సెక్రటరీ బింగి రాజు, గోగుల రాజిరెడ్డి, మాడా నారాయణరెడ్డి, పిడుగు కృష్ణ, శంకర్‌గౌడ్, జక్కుల తిరుపతి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు..

పెద్దపల్లి కమాన్, నవంబర్ 17 : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలోని కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'ప్రపంచ శాంతి- భారతదేశ పాత్ర' అనే అంశంపై పోటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడారు. విద్యార్థులు, యువకులు సమయాన్ని వృథా చేయొద్దన్నారు. లైబ్రరీలకు వెళ్లి మంచి పుస్తకాలు చదవాలని సూచించారు. ఇక్కడ పెద్దపల్లి క్లస్టర్ సీఆర్పీ వెంకటేశం, లైబ్రరీ జూనియర్ అసిస్టెంట్ ఎండీ. గఫార్, సిబ్బంది యూనుస్ ఖాద్రి, సీహెచ్ స్వరూప, ఆర్ సంపత్, బీ సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, నవంబర్17: కూనారం, మంగపేటలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, వైస్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సీఈవో విజేందర్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ విజయ-మొగిళి, నాయకులు సాదనవేన కొమురయ్య, ఖలీం, మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, విండో డైరెక్టర్లు, ఆయా శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్గాం, నవంబర్ 17:లింగాపూర్, రామగుండం, పెద్దంపేటలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రారంభించారు. పెద్దంపేటలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు ధాన్యంతో అభిషేకం చేశారు.

పోస్టర్ విడుదల

ముత్తారం, నవంబర్ 17: ఈ నెల 21న నిర్వహించనున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి ఏలోకి మార్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడ ముదిరాజ్ మహాసభ మంథని నియోజకవర్గ ఇన్చార్జి మల్యాల రాజయ్య, ముదిరాజు కులస్తులు కుక్కల చంద్రమౌళి, ఆకుల ఓదెలు, నూనె సమ్మయ్య, అనుము గోపి, పెయ్యాల శంకరయ్య, పెయ్యాల కుమార్ పాల్గొన్నారు.

అభయహస్తం హామీలు అమలు పరచండి

రామగిరి నవంబర్ 17 : కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో మొదటి అంశం అయిన బిసి రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కులగణన సంపూర్ణంగా పూర్తిచేసి బిసిల రిజర్వేషన్లు కూడా బిసిల జనాభా ప్రాతిపదికన పెంచాలనీ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. అదివారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రిజర్వేషన్‌పై రూపొందించిన పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పెరిగే రిజర్వేషన్లలో ముదిరాజుల జనాభాకు తగట్లు మా వాటాను కల్పించి అభయహస్తంలో ముదిరాజ్ కులాలకు ఇచ్చిన హామీలంటిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అనవేని శ్రీనివాస్, నాయకులు యాదగిరి కుమారస్వామి, యాదగిరి ఓదేలు, అనవేన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

మంథని, నవంబర్17: ఎన్టీపీసీలో ఈనెల 23, 23, 24 తేదీలలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి కోరారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సీపీఎం మూడో జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఇక్కడ నాయకులు బూడిద గణేశ్, ఆర్ల సందీప్, గోరెంకల సురేశ్, బావు రవి, కృష్ణ, మల్లేశ్, కుమార్ పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్ 17: సెంటినరీకాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాలు వద్ద సీపీఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ మాట్లాడారు. ఎన్టీపీసీలో నిర్వహించనున్న మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ముత్యంరావు, కుమారస్వామి, రామాచారి, జ్యోతి, మెండె శ్రీనివాస్, రవీందర్, కల్లపల్లి అశోక్, భిక్షపతి, రాజమౌళి, లక్ష్మారెడ్డి, గోపాల్, మల్లేశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

కొలిపాక శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు

- అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్, నవంబర్17: రానున్న రోజుల్లో పెద్దపల్లిలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ నిర్వహించేందుకు కృషి చేస్తామని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఎల్లమ్మ గుండం చెరువు సమీపంలోని సమావేశ మందిరంలో ఆదివారం అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నిక నిర్వహణకు రాజాగౌడ్ అబ్జర్వర్‌గా వ్యవహరించారు. అధ్యక్షుడిగా కొలిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, నలవేన శంకర్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా సురేశ్ కుమార్, ప్రణయ్, దుర్గాప్రసాద్, అన్వేశ్, కోశాధికారిగా ఎండీ జావిద్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా మౌనిక, అజయ్, రాజేందర్, రాజు, సురేశ్, విష్ణు ఏకగ్రీవంగా ఎన్నిక